క్లుప్తంగా

దీక్షాస్వాములకు సద్ది ఏర్పాటు



వినుకొండ(నూజెండ్ల): స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఆదిలక్ష్మిల మనుమడు బొల్లా మోహన్ మురళీకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని మార్కాపురం రోడ్డులోని అయ్యప్పస్వామి దేవస్థానం, పాత శివాలయం నందు 500 మంది మాలధారణ స్వాములకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సద్ది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్షా స్వాములకు స్వయంగా సద్దిని వడ్డించారు. ఆయా ఆలయ కమిటీ సభ్యులు బొల్లా గిరిబాబును ఘనంగా సన్మానించారు.

ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంపై ర్యాలీ



శావల్యాపురం: ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకులను క్రీడల్లో రాణించటానికి ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి, వ్యాయమా ఉపాధ్యాయులు రాగుల రాధాకృష్ణమూర్తి, కాకుమాను రాజేష్, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి అనుభవమే రాణింపునకు దోహదం



యద్లపాడు: వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థినులు పంటల వివరాలు, వాటిలో ఉత్పన్నమయ్యే సమస్యల్ని గుర్తించడమే కాకుండా పరిష్కార మార్గాలను తెలుసుకుని రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారి సీహెచ్ సరిత చెప్పారు. యద్లపాడు గ్రామంలోని స్టేజీ సెంటర్లో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మంగళవారం విలేజ్ మ్యాప్ రూపకల్పన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థినులకు పలు సలహాలు, సూచనలు చేశారు. రావే (గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం) యద్లపాడు గ్రామానికి ఈ నెల ఒకటో తేదీన విద్యార్థినులు రావడం జరిగింది. రావేలో భాగంగా స్టేజీపై విద్యార్థినుల బృందం గ్రామపటాన్ని అందంగా చిత్రీకరించారు. గ్రామ భౌగోళిక స్వరూపం, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, బ్యాంకులు, పంట చేలు తదితర చిత్రాలను చిత్రపటంలో వేసి రైతులకు వాటిపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం మాజీ డైరెక్టర్ పోపూరి శివరామకృష్ణ, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ఎస్.కుందనకాంక్ష, ఎం.భావన, బి అమృత, బి.జాహ్నవి, అశ్వతిఅశోక్, ఆర్బీకే వీఏఏ సుప్రియ, అభ్యదయ రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నరసరావుపేట ఈస్ట్: జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. శామ్యూల్‌కు వినతి పత్రం అందజేశారు. పాల్వాయి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ (ఎస్ఎస్, పీఎస్) కేంద్రాన్ని మండల కేంద్రాలైన దాచేపల్లి లేదా గురజాలలోని పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. పాల్వాయి కేంద్రానికి సరైన రవాణ సౌకర్యం లేని కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డీఈవో దృష్టికి తీసుకొచ్చారు. అలాగే మాదినపాడు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ రమణారావు దీర్ఘకాలిక సెలవుపై ఉన్నందున పాలనా సౌలభ్యం కోసం మరొకరికి హెచ్‌ఎం బాధ్యతలు అప్పగించాలని కోరారు. అలాగే బాపట్ల జిల్లాకు చెందిన ఉర్దూ డీఐ నజ్మా ఖాతూన్ పల్నాడు జిల్లాలోని ఉర్దూ పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని సదరు పర్యటన అధికారికమో, అనధికారికమో తెలియక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పల్నాడు జిల్లాకు ఉర్దూ డీఐ పోస్టును కేటాయించేలా చూడాలని కోరారు. డీఈవో శామ్యూల్‌ను కలిసిన వారిలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్వీ రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యూ.చంద్రజిత్ యాదవ్, వివిధ శాఖల అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు.

చేసిన మేలు సగర్వంగా చెప్పుకుంటున్నాం

- స్థానికులతో వైఎస్సార్ సీపీ నేతలు
- ప్రభుత్వం అమలుచేసిన పథకాలు వెల్లడి
- వేర్వేరు ప్రాంతాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు



లింగారావుపాలెం సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

చిలకలూరిపేట: చేసిన మేలు సగర్వంగా చెప్పుకునే అవకాశం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి కల్పించారని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు చెప్పారు. పట్టణంలోని 8, 10 వార్డులతో పాటు మండలంలోని మురికిపూడి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతగా ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటికీ, ప్రతి గ్రామానికి ఎంత మేలు జరిగిందన్నది ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వార్డుల వారీగా, గ్రామాల వారీగా ఏ పథకం ద్వారా ఎంతెంత లబ్ధి పొందారో, ఎంత మంచి జరిగిందో వివరిస్తున్నామన్నారు. డీబీటీ ద్వారా, నాన్ డీబీటీ ద్వారా ఏయే పథకాల ద్వారా ఎంత మేలు పొందుతున్నారో తెలియజేస్తున్నట్లు చెప్పారు. మన ప్రభుత్వంలో ఏయే పథకాలు అమలౌతున్నాయో కూడా చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒకవేళ అర్హత ఉండి ఎవరికైనా ఏదైనా పథకం అందకపోతే వారికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులో ఇప్పటి వరకు రూ. 12.40 కోట్లు, పదో వార్డులో రూ. 22.12 కోట్లు, మురికిపూడి-1 గ్రామ సచివాలయ పరిధిలో రూ. 22.55 కోట్ల లబ్ధి జరిగిందని వివరించారు. ఆయా చోట్ల లబ్ధి పొందిన వారి వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పదోవార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, ఎనిమిదో వార్డు ఇన్‌చార్జి తాళ్ల అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్-1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్ -2 విడదల కమలేంద్ర, రాష్ట్ర ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, జేసీఎస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ గని, ఎంపీపీ దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు సుధారాణి, మురికిపూడి సర్పంచ్ భూలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

పేదల జీవన ప్రమాణాలు జగన్‌తోనే మెరుగు

యద్లపాడు: సంక్షేమ పథకాలు, అభివృద్ధి యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ చెప్పారు. మండల జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు అధ్యక్షతన లింగారావుపాలెంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం మంగళవారం జరిగింది. ముందుగా సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డు, పార్టీ పతాకాన్ని నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ సంక్షేమలా ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే రాష్ట్రంలో పారదర్శక పాలన కొనసాగుతోందన్నారు. నవరత్న పథకాల వల్ల ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ప్రజలకు సంక్షేమం అందించడంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సహకారంతో సచివాలయం పరిధిలోని మైదవోలు, లింగారావుపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.35,60,31,804 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. వీటిలో 33 సంక్షేమ పథకాల నిమిత్తం డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.33,20,55,804 ఉండగా, వివిధ అభివృద్ధి పనులకు రూ.2,39,76,000 వెచ్చించినట్లు తెలిపారు. వీటిలో నాడు-నేడు కింద పాఠశాలలు, ఆసుపత్రులకు రూ.69,77 లక్షలు, గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యలకు రూ.20 లక్షలు, గ్రామ సచివాలయ భవన సముదాయానికి రూ.88.34 లక్షలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.61.65 లక్షల అభివృద్ధి చేసినట్లు వివరించారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ జగనన్నకు మద్దతునిచ్చి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించి గత నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన పాలన వివరాలు, సంక్షేమ, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేసి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు షేక్ కరీమూన్, ఎంపీటీసీ తోకల వీరరాఘవయ్య, సొసైటీ చైర్మన్ బసెల శివ రామకృష్ణయ్య, పార్టీ నాయకులు మండెపూడి శ్రీనివాసరావు, ఆలోకం వెంకట లక్ష్మీనారాయణ, గౌరు రాజేష్, నంబూరి బ్రహ్మం, షేక్ మాబు సుభాని, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఎంవీబాల చంద్రారెడ్డి, పందుల బుల్లెబ్బాయ్, కోయ సీతా రామయ్య, పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

వినుకొండ(నూజెండ్ల): స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు నూజెండ్ల మండలంలోని కంభంపాడు గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాలను తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటే రాబోయే రోజుల్లో మరలా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలన్నారు. వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, నూజెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు నక్కా నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ గంధం బాలిరెడ్డి, సొసైటీ చైర్మన్ పిచ్చిరెడ్డి, ఎంపీటీసీ జక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్‌లు ములకలూరు బాబు, పరిమి శేషయ్య, సీనియర్ నాయకులు పసుపులేటి కొండలు, అంజిరెడ్డి, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేళ్లవాగులో...

బొల్లాపల్లి : మండలంలోని మేళ్ళవాగు సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులు వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సంక్షేమ పథకాలు తెలిపే బోర్డును సచివాలయంలో ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే ప్రధాన ఉద్దేశం గురించి వివరించారు. ఈ సచివాలయ పరిధిలో రూ.28.68 కోట్ల మేర 1618 మంది లబ్ధిపొందారని తెలిపారు. జగనన్న పాలనలో నూతన ఒరవడి తెచ్చారని తెలిపారు. నాలుగున్నరేళ్ళ కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమాభివృద్ధి గురించి తెలిపారు. వలంటీర్లతో కలిసి ఇంటింటికీ తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే సంక్షేమం గురించి తెలిపే పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో కె.ప్రభాకర్, బి.గోవిందునాయక్, బి.గురవయ్య, బి.శ్రీరామిరెడ్డి, ఆర్.కృష్ణానాయక్, ఎం. రాజయ్య, ఎస్.మన్నెయ్య, బి.కృష్ణారెడ్డి, కె.గురుమూర్తి, ఆర్.శ్రీను. ఎస్.శ్రీనివాస రెడ్డి, ఎం. ఆంజయ్య, బి.గోవిందయ్య, అధికారులు జి.శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమం, అభివృద్ధి బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అభివృద్ధి, సంక్షేమంతో జనరంజక పాలన

నాదెండ్ల: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ జనరంజక పాలన సాగిస్తున్న జననాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. మండల కేంద్రమైన నాదెండ్ల 1వ గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.28,25,08,028లు నిధులు ఖర్చు చేసినట్లు పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చి ప్రజల మన్ననలు పొందారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతినెలా ఒకటో తేదీనే తలుపుతట్టి పింఛను అందిస్తున్నారన్నారు. రేషన్ బియ్యం ఇంటి ముంగిటకే సరఫరా చేస్తున్నారన్నారు. విత్తన కొనుగోలు నుంచి పంట ఉత్పత్తులు అమ్మే వరకూ ఆర్బీకేల ద్వారా రైతన్నలకు విశిష్టమైన సేవలు అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో పేదవారికి కూడా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారన్నారు. నాడు నేడు ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారని, కార్పొరేట్ స్థాయిని తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతోందన్నారు. అనంతరం ఉరవకట్ట సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అక్కడే ఉన్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, ఎంఈవో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి మారుతిబాబు, ఎంపీటీసీలు యల్లారావు, కుంభా అంకమ్మ, దావల ఏసమ్మ, జగనన్న సురక్ష మండల కన్వీనర్ అల్లడి రవికుమార్, ముస్లిం మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ జానీబాషా, నాయకులు కె.రామకృష్ణ, సింగారెడ్డి కోటిరెడ్డి, గద్దె ఆంజనేయులు, లూర్దురెడ్డి, గుర్రం ఉపేంద్ర, చేరెడ్డి వెంకటరెడ్డి, కోనేటి నాగయ్య, రాయపూడి చెంచురాజు, మిరియాల కోటయ్య ఉన్నారు.



మేళ్ళవాగులో సంక్షేమ పథకాలు గురించి వివరించే బోర్డు



నాదెండ్ల-1లో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాణి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- 32వ వార్డు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- 32 వార్డుల్లో పూర్తయిన గడపగడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): తమ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని హనుమాన్‌నగర్-2 సచివాలయం పరిధిలో గల 32వ వార్డు విష్ణుకుండినగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులు, తాము అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. వినుకొండ పట్టణాన్ని తమదైన శైలిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పట్టణ తాగునీటి సమస్యను పరిష్కారం చేశామని, రానున్న రోజుల్లో రెండుపూటల తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే గత పదేళ్లల్లో వినుకొండ ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందనే విషయాన్ని ప్రజలే గుర్తించాలని అన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ఎస్ఎస్‌పీ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, రైతు బజారు, ప్రభుత్వ బాలికలకు అదనపు తరగతి గదులు, పట్టణంలోని ఎస్ఎస్‌పీ కాలువ అభివృద్ధి, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ముస్లింలకు పాఠశాల, కళాశాల, వినుకొండ ఘాట్ రోడ్డు నిర్మాణం, గిరి ప్రదక్షిణం రోడ్డు, మున్సిపల్ స్టేడియం, రైల్వే అండర్ బ్రిడ్జితో పాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పా రు. ఇల్లు లేని నిరుపేదల కోసం 5400 ఇళ్లను జగనన్న కాలనీలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హత ఉండి అందలేని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించడమే గడపగడప ముఖ్యఉద్దేశమన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కోర్టుల్లో కేసులు వేసి ఆపడం తప్ప మాజీ ఎమ్మెల్యే జీవీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వినుకొండ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో వినుకొండకు రాష్ట్రంలోనే పేరుప్రతిష్ఠలు తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు కోఆప్షన్ మెంబరు కర్రి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పీఎస్ ఖాన్, వైస్ చైర్మన్‌లు, తెల్లాకుల రాజేష్‌ఖన్నా, బేతం గాబ్రియేలు, వార్డు కౌన్సిలర్లు షకీలాదస్తగిరి, ఎం.ఎల్.రెడ్డి, ఎంస్‌కే బాషా, పాపసాని బ్రహ్మయ్య, నంది నరసింహారావు, పార్టీ నాయకులు అబ్బూరి శ్రీనివాసరావు, నలబోతు సోమశేఖర్, రామాంజనేయులు, మక్కెన సుబ్బారావులతో పాటు జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గుండాల స్వీనోమ్, మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డులు ఉన్నవారందరికీ ఉపాధి కల్పించాలి

జిల్లా పీడీ జోసఫ్‌కుమార్

శావల్యాపురం: ఉపాధి పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న వారందరికి పనులు కల్పించే బాధ్యత క్షేత్రస్థాయిలో ఉపాధి సిబ్బందిపై ఉందని పల్నాడు జిల్లా ఉపాధి పథకం పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పీడీ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి నిధులు సమృద్ధిగా ఉన్నాయని గ్రామాల్లో వర్షకాలంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా కమ్యూనిటి సోప్ కిట్లు ఏర్పాటు చేయటానికి అనుమతులు జారీ అయ్యాయని వివరించారు. తక్షణమే అన్నీ గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. అలాగే భూగర్భ జలాలు పెరగడానికి రూఫ్ టాప్ వాటర్ హార్వేస్టింగ్ విధానం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 250 మంజూరు కాగా 150 యూనిట్స్ పూర్తి చేశామన్నారు. వర్షం నీరు వృథా కాకుండా ప్రభుత్వ భవనాల్లో ఈయూనిట్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో పేద ప్రజలు వలసలు నియంత్రణ చేయటానికి యుద్ధ ప్రాతిపదికన పదిరోజుల వ్యవధిలో అన్నీ గ్రామాల్లో దండోరా వేయించి ఉపాధి పనులు కూలీలకు కల్పించాలన్నారు. శావల్యాపురం మండలంలో 6 వేల మందికి జాబ్‌కార్డులు ఉండగా అందులో 4 వేల మంది మాత్రమే ఉపాధి పనులు చేస్తున్నారని, 98 కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పనిదినాలు కల్పించారని మిగిలిన కుటుంబాల వారందరు వందరోజుల పనిదినాలు కల్పించటానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రతి ఒక్కరికీ రోజు రూ.250 రూపాయల కూలీ వచ్చేలా ఉపాధి సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. ఉపాధి అధికారులు సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 79 లక్షల పనిదినాలు చేయించటానికి లక్ష్యంగా ఎంచుకోగా ఇప్పటి వరకు 75 లక్షలు పనిదినాలను కూలీలకు కల్పించినట్లు చెప్పారు. ఇక నుంచి ప్రతి ఐదు సంవత్సరాలకు మాత్రమే పూడితతీత పనులు ఉపాధి కూలీలు చేయటానికి కేంద్ర ప్రభుత్వ జీవో చేసిందన్నారు. ఇక నుంచి నీటికుంటలు, వాగుల వైపు సైడు కుంటలు తదితర పనులు కల్పిస్తామన్నారు. ఆయనతో పాటు ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఏపీవో రామారావు,టీఎలు రాణి, శ్రీనివాస గుప్తా పాల్గొన్నారు.



సమావేశంలో ఏపీవోకు సూచనలు చేస్తున్న పీడీ జోసఫ్‌కుమార్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పని కల్పించాలి

వినుకొండ(నూజెండ్ల): ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించాలని డ్వామా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ తెలిపారు. నూజెండ్లలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-25లో పనుల గుర్తింపు, వాటర్ షెడ్‌లు, గ్రామాల్లో ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనుల గురించి, 100 రోజుల పనిదినాలు, ఆధార్, వేతనాల లావాదేవీలపై సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరభద్రాచారి, ఏపీవో నాగేశ్వరరావు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటు మనందరి హక్కు



మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి వసంతబాబు

చిలకలూరిపేట: ఓటు హక్కు కలిగి ఉండటం మన బాధ్యతగా భావించాలని నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి జి.వసంతబాబు చెప్పారు. మోడరన్ ఫంక్షన్ హాలులో విద్యార్థులకు స్వీప్ (సిస్టమ్యాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఓటర్ల నమోదు అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఓటు వేయడం పౌరులుగా మన బాధ్యత అని తెలిపారు. ఓటు హక్కు కలిగి ఉండటం ద్వారా మన ఉజ్వల భవిష్యత్‌ను మనం నిర్ణయించుకునే అవకాశంగా భావించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.రవికుమార్, మున్సిపల్ టీపీఎస్ కె.సునీత, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఒక్కచోట మాత్రమే ఓటు హక్కు

తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ఒక వ్యక్తి ఒక ఓటు మాత్రమే కలిగి ఉండాలని చెప్పారు. కొంతమంది ఓటర్లు వారికి ఒక పోలింగ్ కేంద్రంలో ఓటు ఉన్నప్పటికీ వేరొకచోట కొత్త ఓటు కోసం ఫారం -6 అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని అటువంటి వారిపై ది రిప్రజెంటేషన్ ఆఫ్‌ది పీపుల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దురుద్దేశంతో వేరొక ఓటరు ప్రమేయం లేకుండా వారి పేరు మీద ఆన్‌లైన్‌లో ఫారం-6 అర్జీ దాఖలు చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వేరే ప్రాంతంలో ఓటు హక్కు కలిగి ఉండి చిలకలూరిపేట నియోజకవర్గంలో ఓటు హక్కు పొందేందుకు ఫారం-8 ద్వారా మాత్రమే ఓటును బదిలీ చేసుకోవాలని, అలా కాకుండా కొత్త ఓటు కొరకు దర ఖాస్తు చేయరాదని చెప్పారు. అక్టోబర్ 27వ తేదీ ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకుని ఇంకా ఏవైనా 0 ఇంటి నంబర్లు ఉన్నట్లయితే వాటికి సంబంధించి సవరణ కోసం ఫారం-8 దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఒకే ఇంటి నంబరులో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే కూడా సవరణకు దరఖాస్తు చేయాలన్నారు. డిసెంబరు 9వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది జనవరి ఐదో తేదీన తుది జాబితా ప్రచురించబడుతుందని చెప్పారు.

ఆన్‌లైన్ మోసానికి పాల్పడిన వ్యక్తిపై కేసు

నాదెండ్ల: ఆన్‌లైన్ మోసాలకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నాదెండ్ల ఎస్సై జె బలరామ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గణపవరం గ్రామంలోని బొడ్డురాయి సెంటర్‌లో ఇంకొల్లు జ్యోతిబాబు ఎస్‌బీఐ సర్వీస్‌పాయింట్ నిర్వహిస్తుంటాడు. 2022 ఫిబ్రవరి 6వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి తన పాయింట్ వద్దకు వచ్చి తాను రూ.10 వేలు ఇస్తానని, తాను చెప్పిన నెంబరుకు ఫోన్‌పే చేయాలని కోరాడు. జ్యోతిబాబు నెంబరు నుండి ముందుగా ఒక రూపాయి పంపాడు. ఆతర్వాత డబ్బు వచ్చిందా లేదా చూస్తానని జ్యోతి బాబు ఫోన్‌ను తీసుకున్నాడు. ఫోన్‌ను తిరిగి ఇచ్చి అతను వెళ్ళిపోయాడు. కొద్దిసేపటికి ఫోన్ పరిశీలించిన జ్యోతిబాబు, తన ఫోన్‌లో రూ.30 వేలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించాడు. సదరు వ్యక్తి కోసం వెదుకులాడగా కనిపించలేదు. ఈ విషయమై బాధితుడు పోలీసులకు ఏడాది తర్వాత ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.3.50 లక్షల విరాళం



కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి దంపతులు

వినుకొండ(నూజెండ్ల) : వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి కుటుంబసభ్యులు రూ.3.50 లక్షలు వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘంకు అందజేశారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన చైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి, ఆయన సతీమణి, 30వ వార్డు కౌన్సిలర్ షేక్ షకీలాను సంఘం సభ్యులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు పెండేల పుల్లారావు, చైర్మన్ పులిపాటి రామారావు, వైస్ చైర్మన్ చందోలు మల్లికార్జునరావు, గంధం బాలిరెడ్డి, జాగర్లమూడి సుబ్బారావు, కార్యదర్శి జాజుల మాల్యాద్రి, సహాయ కార్యదర్శి దండు చెన్నయ్య, కోశాధికారి రెడ్డి నగేష్, సహకోశాధికారి కన్నెగండ్ల అనంత రామ కోటేశ్వరరావు, ఈసీ మెంబరు రామతులసిరెడ్డి, తేలికేపల్లి వెంకటేశ్వర్లు, అచ్యుత కృష్ణ, పొట్ల సుబ్బారావు, గోవిందనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏవోగా ప్రవీణ్



శావల్యాపురం: నూతన మండల వ్యవసాయ అధికారిగా పల్లపోతు ప్రవీణ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వనరుల కేంద్రం కేంద్రంలో ఏవో విధుల నిర్వహిస్తూ డిప్యూటేషన్‌పై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఈపూరు మండలం వ్యవసాయ అధికారిగా రామినేని రామారావు 15 నెలల పాటు ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. నూతన వ్యవసాయ అధికారి ప్రవీణ్‌ను ఏఈవో పురేటి అశోక, వీఏఏలు మర్యాద పూర్వకంగా కలిచారు. అనంతరం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏవో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు సకాలంలో పారదర్శకంగా అందేలా చూస్తామన్నారు.

విశ్వహిందూ మహాసంఘ్ ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

నరసరావుపేట ఈస్ట్: పట్టణానికి చెందిన శ్రీవాసవీ మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు విశ్వహిందూ మహాసంఘ్ భారత్ దక్షిణ భారత దేశ ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు దక్షిణ భారత దేశ సంఘ్ అధ్యక్షుడు వేదాంతం గోవిందాచార్యులు నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీబీఆర్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి చేతుల మీదుగా నియామాక పత్రాన్ని అందుకున్నారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హిందు ధర్మ పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. వెంకటేశ్వరరావుని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రవల్లిక సత్యం, కేపీ రంగారావు అభినందించారు.

అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు

వినుకొండ(నూజెండ్ల): అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం వినుకొండ మండలంలోని పెదకంచర్ల జెడ్పీహెచ్ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు కల్పించాలన్నారు. పిల్లలు మొబైల్స్‌కు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్, ఆశ, ఏఎన్ఎం, స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.